## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

### ఎంపీడీవో రఘురామకృష్ణ

బచ్చన్నపేట, జూన్ 26 : సమాజంలో అన్నిటికంటే ఉపాధ్యాయ వృత్తికి ఎంతో పవిత్రమైనదని ఏఎంవో శ్రీనివాస్, ఎంపీడీవో రఘురామకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక శ్రీనిధి గార్డెన్‌లో కొడవటూరు పీఎస్‌లో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తున్న చెన్నమాధవుని శరత్‌కళ, యాదవరాజును ఉపాధ్యాయులు, అధికారులు సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రఘురామ కృష్ణ మాట్లాడుతూ పాఠశాల తరగతి గది నుంచే విద్యార్థులకు జీవితంలో పాఠాలు నేర్పేది ఉపాధ్యాయులే అన్నారు. ప్రతి విద్యార్థి తన జీవితంలో ఎంచుకున్న లక్ష్యాన్ని అధిగమించేందుకు కృషి చేయాలని కోరారు. కొడవటూరు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తించిన శరత్‌కళ విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా పని చేశారన్నారు. అందుకే గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల ఆదరణ పొందిందన్నారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు శరత్‌కళను సన్మానించారు. ఆమె కుటుంబ సభ్యులు రవీందర్‌రాజు, పృథ్వీరాజు, హరిచరణ్‌రాజు, ఛాయారాణికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాసారం బాలమల్లయ్య, బాల్నె శ్రీనివాస్, మహంకాళి యాదగిరి, వివిధ సంఘాల బాధ్యులు పృథ్వీరాజ్, కృష్ణమూర్తి , ఎల్లారెడ్డి, లక్ష్మయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, ఎంపీటీసీ శైలజ, శ్రీధర్, శరత్‌కళ, ఎం వెంకటయ్య, గడ్డమీది వెంకటేశ్వర్లు, బాలయ్య, ఏఎంసీ చైర్మన్ నిర్మల, బాలకిషన్, సిద్ధారెడ్డి, శ్రీధర్, రాజమౌళి, నర్సింహారెడ్డి, మురళి, సత్తి, యాదగిరి, సుధాకర్‌రెడ్డి, సుదర్శన్‌రాజు పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశంలో శరత్‌కళతో కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు

## రెవెన్యూ ఉద్యోగులపై దాడులను ఖండించాలి

తహసీల్దార్ వెంకన్నకు వినతిపత్రం ఇస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

జనగామ రూరల్, జూన్ 26: విధి నిర్వహణలో ఉన్న రెవెన్యూ ఉద్యోగులపై దాడులను ఖండించాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ తహసీల్ కార్యాలయంలో విధి నిర్వహణలో ఉన్న ఆర్ఐపై దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మరోవైపు జిల్లా కలెక్టర్ ఆర్ఐని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ, సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సెలవు దినాల్లో ఉద్యోగులకు పనులు చెప్పొద్దన్నారు. అనంతరం తహసీల్దార్ వెంకన్నకు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

చిల్పూరు, జూన్ 26 : మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన మాచర్ల సాయికుమార్ ఇటీవల అనారోగ్యతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి కుటంబ సభ్యులను మాజీ సర్పంచ్ మామిడాల లింగారెడ్డి, బాల్యమిత్రులు బుధవారం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి 25 కిలోల బియ్యం, రూ.21 వేలు సాయంగా అందించారు. ఎంపీటీసీ తాళ్లపల్లి ఉమాసమ్మయ్య సైతం రూ.2 వేలు సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డమీది అశోక్, పూజరి స్వామి, తాళ్లపల్లి రవి, గంగారాజు, నోముల తిరుపతిరెడ్డి, పూజరి సతీశ్, నాగవెల్లి రాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా, వేదికపై అధికారులు

జనగామలో డ్రగ్స్ నివారించాలని కోరుతూ ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

# మాదక ద్రవ్యాలను నివారించాలి

- ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జనగామలో ర్యాలీ

జనగామ, జూన్ 26 (నమస్తే తెలంగాణ) : మాదకద్రవ్యాల రహితంగా జనగామను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక నెహ్రూపార్క్ కామాక్షి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు జిల్లా కేంద్రంలో విద్యార్థులు, ఉద్యోగులు, అధికారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్న వేళ వాటిని అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైతే సమాజానికి ప్రమాదమని, దీంతో ఆలోచనా పరిజ్ఞానం తగ్గిపోతుందన్నారు. అతిగా మొబైల్ వినియోగం కూడా విద్యార్థుల ఏకాగ్రతను హరిస్తుందన్నారు. దేశంలో మొత్తం నాలుగు కోట్ల మంది మత్తుకు బానిస అయ్యారని తెలిపారు. దీని నివారణకు అందరూ సమష్టిగా కృషి చేయాలని, ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. దీనిపై సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికంతోపాటు సత్కరిస్తామని తెలిపారు.

### యువత మత్తుకు బానిసలు కావొద్దు..

మాదకద్రవ్యాల వినియోగం గ్రామాలకు సైతం విస్తరించిందని, గ్రామీణ యువకులు వీటికి బానిస కావొద్దని కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా అన్నారు. చెడును అనుకరించొద్దని, మంచిని మాత్రమే తెలుసుకోవాలని అన్నారు. జిల్లాలో చాలా చోట్లలో ధూమపానం తీవ్రంగా ఉందని, దీంతో ఊపిరితిత్తుల క్యాన్సర్, పొగాకు క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందన్నారు. అన్ని మండల కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో టోల్ ఫ్రీ నంబర్ 14446ను ప్రదర్శించి అందరికీ అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు అందరం ప్రతిజ్ఞ చేయాలని, జిల్లాలో మత్తు పదార్థాల నిషేధానికి కృషి చేయాలన్నారు. పాఠశాలలో వారంలో ఒకరోజు విద్యార్థుల బ్యాగ్‌లను తనిఖీ చేయాలని సూచించారు. గుట్కా, గంజాయి, మద్యపానం, బెట్టింగ్, పేకాట నివారణకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. పిల్లల్లో ఏమైనా మార్పు కనిపిస్తే కౌన్సెలింగ్ ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లా కలెక్టర్, డీసీపీ, ఏసీపీలు, ఇతర అధికారులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. సెల్ఫీ పాయింట్, సంతకాల సేకరణ నిర్వహించారు. మాదకద్రవ్యాల నిషేధానికి మిషన్ పరివర్తన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకుముందు కలెక్టర్, డీసీపీ, ఏసీపీలు, ఇతర అధికారులు మిషన్ పరివర్తనలో భాగంగా చౌరస్తా నుంచి నెహ్రూ పార్క్ వరకు మానవహారం ఏర్పాటు చేసి, కామాక్షి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు అంకిత్ కుమార్ శంఖ్వార్, భీంశర్మ, నర్సయ్య, డీడబ్ల్యూవో జయంతి, డీఈవో రాము, డీఎంహెచ్‌ఓ హరీశ్‌రాజ్, ఎక్సైజ్ సీఐ ప్రభావతి, రిసోర్స్ పర్సన్ డాక్టర్ సిద్ధారెడ్డి, ఎఫ్ఆర్వో, కమ్యూనిటీ మొబిలైజర్, సీడీపీవోలు, ఎస్ఐలు, సీఐలు, సఖీ కేంద్రం సిబ్బంది, ఆశవర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : డ్రగ్స్ మహమ్మారిని అంతమొందించేందుకు విద్యార్థులు, యువత ముందుకు రావాలని మండల నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని హైస్కూల్ నుంచి ప్రధాన వీధుల్లో విద్యార్థులు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా విష్ణుమూర్తి మాట్లాడుతూ సమాజంలో జరిగే అనేక అనర్థాలకు డ్రగ్స్ భూతమే కారణమన్నారు. దీనిని నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ శ్రీనివాస్ రావు, పరశురాములు, కిష్టయ్య, రాములు, సుమతి తదితరులు పాల్గొన్నారు.

### బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై కంకల సతీశ్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజలకు మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం వ్యర్థం అవుతుందన్నారు. విద్యార్థులు, యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువుపై శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. పిల్లల ప్రవర్తన పట్ల తల్లితండ్రులు అవగాహన కలిగి ఉండాలన్నారు. గంజాయి, గుట్కాల నివారణకు అందరూ సహకరించాలన్నారు. ఈ సమావేశంలో కానిస్టేబుళ్లు జమాలొద్దీన్, రాజు, నర్సిరెడ్డి, అనిల్, రాకేశ్ పాల్గొన్నారు.

### దేవరుప్పలలో..

దేవరుప్పుల : డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని దేవరుప్పుల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి డ్రగ్స్ నివారణపై ప్లకార్డులను ప్రదర్శించారు. విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో యువత వ్యసనాలకు అలవాటుపడొద్దన్నారు. ఇదిలా ఉండగా కోలుకొండ, సింగరాజుపల్లి, ధర్మాపురం గ్రామాల్లోనూ మదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ప్రదర్శనలు నిర్వహించారు.

బచ్చన్నపేటలో మాట్లాడుతున్న ఎస్సై సతీశ్

దేవరుప్పలలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

లింగాలఘనపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ధనుంజయ్

జఫర్‌గఢ్, జూన్ 26 : మండలంలోని ఉప్పుగల్లులో మల్లికార్జున ఆటో యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో నిర్వహించారు. ఆటో యూనియన్ అధ్యక్షుడిగా పులి ధనుంజయ్, ఉపాధ్యక్షుడిగా మినుకూరి రాజేశ్వర్‌రెడ్డితోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడు పులి ధనుంజయ్ మాట్లాడుతూ యూనియన్ సభ్యుల అభ్యున్నతికి పాటుపడుతానన్నారు. నూతన కార్యవర్గాన్ని బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ నాయిని నరేశ్, యూత్ నాయకులు అభినందించారు.

## దివ్యాంగుల పెన్షన్‌ను పెంచాలి

డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పాలకుర్తి రూరల్, జూన్ 26: అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు పెన్షన్ పెంచి ఇవ్వాలని దివ్యాంగుల సంఘం నియోజకవర్గ నాయకుడు దిండిగాల్ల వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ రాగిడి వేణుగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి దివ్యాంగుల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. అభయ హస్తం దరఖాస్తులు స్వీకరించి నెలలు గడుస్తున్నా పెన్షన్ల పెంపుపై మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. ఏపీలో అధికారంలోకి రాగానే అక్కడి సీఎం చంద్రబాబునాయుడు పెన్షన్ పెంపుపై సంతకం చేసి అమలు చేస్తున్నారని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిలుకర శ్రీనివాస్, శివరాత్రి వెంకటేశ్, స్వర్ణ, వనం సోమేశ్వర్, గాదరి శోభ, నర్రా సోమన్న తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ అవసరాల ప్రసాద్‌శర్మను సన్మానిస్తున్న భక్తులు

## జ్యోతిష్యభీష్మ అవార్డు గ్రహీతకు సన్మానం

పాలకుర్తి, జూన్ 26: శ్రీచండి పరమేశ్వర పీఠాధిపతి డాక్టర్ అవసరాల ప్రసాద్‌శర్మ సిద్ధాంతిని భక్తులు ఘనంగా సన్మానించారు. దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన అవసరాల ప్రసాద్‌శర్మ సిద్ధాంతికి ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో జ్యోతిష్య భీష్మ బిరుదును ప్రదానం చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం అవసరాల ప్రసాద్‌శర్మ మండల కేంద్రంలోశ్రీ చండి పరమేశ్వరి పీఠానికి రాగా భక్తులు సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి రత్నాకర్‌గౌడ్, రమేశ్, చిలుకమారి సోమేశ్వర్, వరప్రసాద్, భాస్కర్, మూర్తి, కుమార్, ముత్తోజు రాజు, పొన్నాల శోభన్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

మొలుగూరి రాజు(ఫైల్)

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 26 : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గీత కార్మికుడు దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని ఇప్పగూడెంలో జరిగింది. స్థానిక ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఇప్పగూడేనికి చెందిన కల్లుగీత కార్మికుడు మొలుగూరి రాజు (42) మంగళవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై రంగరాయగూడేనికి వెళ్లి వస్తుండగా అదుపు తప్పి పడిపోయాడు. దీంతో తీవ్రంగా గాయాలు కాగా కుటుంబ సభ్యులు 108 వాహనంలో వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు. రాజు చికిత్స పొందుతూ అదే రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య మొలుగూరి పుష్ప (రమ్య) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిందితుల అరెస్టు చూపుతున్న పోలీసులు

## రూ.15వేల విలువైన గంజాయి సీజ్

జనగాం, జూన్ 26 (నమస్తే తెలంగాణ) : జనగామ మండలం యశ్వంతాపూర్ సమీపంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా బైక్‌పై కనిపించడంతో వారిని విచారించారు. జనగామ పట్టణం అంబేద్కర్ నగర్‌కు చెందిన గంట బాబుతో మరో మైనర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నున్న 700 గ్రాముల గంజాయిని సీజ్ చేసినట్లు సీఐ ఎల్ రఘు తెలిపారు. దీని విలువ రూ.15 వేలు ఉంటుందన్నారు. నిందితులపై కేసు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు.

## 'స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌ను చెక్ చేయాలి'

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 26 : మండలంలోని ప్రైవేటు స్కూల్ బస్సుల ఫిట్ నెస్‌ను చెక్ చేయాలని, పనిచేయని వాటిని సీజ్ చేయాలని బీఆర్ఎస్వీ నియోజవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి కోరారు. ఈ మేరకు బుధవారం మండల విద్యాశాఖ నోడల్ అధికారి కొమురయ్యకు వినతిపత్రం అందించారు. చిరంజీవి మాట్లాడుతూ కొన్ని పాఠశాలల యాజమాన్యాలు ఫిట్‌నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని ఆరోపించారు. కెపాసిటీకి మించి విద్యార్థులను స్కూళ్లకు తీసుకెళ్తున్న ఆటోలు, ఇతర వాహనాలను నివారించాలన్నారు. హెవీ లైసెన్స్ ఉన్న డ్రైవర్లను మాత్రమే స్కూల్ బస్సు డ్రైవర్లుగా నియమించాలని ఆయన కోరారు.

నోడల్ అధికారికి వినతిపత్రం ఇస్తున్న చిరంజీవి

## గెస్ట్‌హౌస్ సీజ్

కాశీబుగ్గ,జూన్ 26: వరంగల్ 21వ డివిజన్ ఎల్‌బీనగర్‌లోని టెలికాం కాలనీలో జీడబ్ల్యూఎంసీ నుంచి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ఏఎస్ గెస్ట్‌హౌస్‌ను బుధవారం అధికారులు సీజ్ చేశారు. ఆరోగ్యాధికారి డాక్టర్ రాజేశ్ మాట్లాడుతూ అనధికారికంగా అతిథి గృహాన్ని నిర్వహించడమే కాకుండా కాలనీ ప్రజలకు ఇబ్బందులు కలుగజేస్తుండడంతో సీజ్ చేశామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ|| తరి పొలము, 10ఎ|| రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం||, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-000

PLOT FOR SALE

★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-000

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

## చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

### కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల ఎత్తును పరిశీలిస్తున్న కలెక్టర్

జనగామ రూరల్, జూన్ 26: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మండలంలోని షామీర్‌పేట అంగన్వాడీ-2 కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వంట సామగ్రి, స్టడీ మెటీరియల్, కోడిగుడ్ల నాణ్యతను పరిశీలించారు. చిన్నారులకు అందించే ఆహారంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. రుచితో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని అంగన్వాడీ టీచర్లను కలెక్టర్ ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రతి రోజూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని సూచించారు. బలహీనంగా ఉన్న పిల్లలను తల్లులు పరిశీలించి వారి ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో, సూపర్‌వైజర్లు తరచూ కేంద్రాలను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేయాలన్నారు. కలెక్టర్ వెంట డీడబ్ల్యూవో జయంతి, సీడీపీవో రమాదేవి, అంగన్వాడీ టీచర్ స్వరూప, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

జనగామ పట్టణంలో కురుస్తున్న వర్షం

## రుతుపవనాలతో మోస్తరు వర్షం

### జిల్లాలో 12 మి.మీ వర్షపాతం నమోదు

జనగామ, జూన్ 26 (నమస్తే తెలంగాణ) : నైరుతి రుతు పవనాల ఆగమనంతో జిల్లాలో బుధవారం సాయంత్రం మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. జిల్లా వ్యాపితంగా 12 మి.మీ సగటు వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. అత్యధికంగా తరిగొప్పులలో 35.6 మి.మీ, నర్మెటలో 22.2 మి.మీ, దేవరుప్పులలో 22.4 మి.మీ, అత్యల్పంగా లింగాలఘనపురంలో 1.8 మి.మీ వర్షం నమోదైంది. చిల్పూరులో 4.2 మి.మీ, జఫర్‌గఢ్‌లో 10.8 మి.మీ, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 9.0 మి.మీ, రఘునాథపల్లిలో 5.0 మి.మీ, బచ్చన్నపేటలో 2.8 మి.మీ, జనగామలో 2.6 మి.మీ, పాలకుర్తిలో 3.6 మి.మీ, కొడకండ్లలో 2.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆలస్యంగానైనా వర్షాలు కురుస్తుండడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. చెరువుల్లోకి భారీగా జలాలు చేరితో వరినార్లు పోసేందుకు సిద్ధమవుతున్నారు.

## పాఠశాలల సమస్యలను పట్టించుకోని సర్కారు

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 26 : ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఏబీవీపీ మండల కన్వీనర్ పసునూరి సందీప్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం మండలంలోని పాఠశాలలను బంద్ చేయించారు. పాఠశాలల్లో వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని నాయకులు కోరారు. దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.

### పాలకుర్తిలో..

పాలకుర్తి : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులను అరికట్టాలని బీజేపీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏబీవీపీ పిలుపులో భాగంగా బుధవారం మండలంలోని విస్నూర్ ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు పెంచాలని, తాగునీరు, ఇతర వసతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్, సాయి, కిరణ్, ప్రసాద్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

విస్నూర్‌లో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

## భూకబ్జాలపై ఆర్డీవో, తహసీల్దార్ విచారణ

శ్రీపతిపల్లిలో విచారణ జరుపుతున్న ఆర్డీవో, తహసీల్దార్

చిల్పూరు, జూన్ 26 : మండలంలోని శ్రీపతిపల్లిలో కొందరు భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వెలువడిన నేపథ్యంలో స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహసీల్దార్ సరస్వతి బుధవారం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన చేరాల పోషయ్య, నీల సాయవ్వ, నీల కనకవ్వకు 1990లో నాటి రాష్ట్ర ప్రభుత్వం సర్వే నంబర్లు 63, 69లో ఎకరం చొప్పున భూమిని పంపిణీ చేసి పట్టాలు ఇచ్చింది. అలాగే గ్రామంలోని 40మందికి ఎకరం చొప్పున ఇదే రీతిలో భూములు కేటాయించారు. అయితే బతుకుదెరువు కోసం కొందరు వేరే ప్రాంతానికి వెళ్లగా, ఇదే అదనుగా భావించిన భూకబ్జాదారులు, కొందరు తప్పుడు పత్రాలు సృష్టించారు. ఫోర్జరీ చేసి ఇతరులకు రైతుల భూములను విక్రయించారు. ఈ విషయమై బాధితులు ఇటీవల ఆర్డీవో వెంకన్నను కలిసి వివరించగా విచారణ చేపట్టారు. ఆర్డీవో మాట్లాడుతూ సాదాబైనామాలో ప్రభుత్వ భూముల పట్టాలు మార్చడానికి వీలు లేదన్నారు. ఒకవేళ వాటిని మారిస్తే బాధిత రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా నాయకులు రంగు రమేశ్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు పోలబోయిన నరేశ్, మోతె మహేశ్, కావటి రాజు, దున్నపోతుల వెంకటయ్య, టేకులపల్లి కొమురయ్య, మోతె ఉపేందర్ పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని పోతరాజుకు మొక్కులు

వరుణుడికి వరదపాశంతో పూజలు

వరద పాశాన్ని తీసుకుంటున్న గ్రామస్తులు

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 26 : వరుణుడు కరుణించి భారీగా వర్షా